సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

శనివారం, మే 18, 2024




## ఇకపై అంతా టీజీ

తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్‌కు బదులు టీజీగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జీవోలు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగా ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని ఆదేశించారు.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్

### సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలి

- జూన్ 10లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి
- ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్

2 లో



## సులభ్ కాంపెక్స్‌లో రుసుము రద్దు చేయాలి

పౌర సంక్షేమ సమితి

ఉచిత బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

3 లో

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ



## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేత

### మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో హంగర్గ ఫారంకు చెందిన కాంప్లె దిలీప్ కుమార్ ఇటీవల ప్రమాదశాత్తూ మరణించడంతో దిలీప్ కుమార్ సతీమణికి కాంబ్లే సమతా బాయికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఎజాజ్ ఖాన్ చేతనగర్ సర్పంచ్ గౌతం సూరారెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## కనుమరుగవుతున్న విశ్వబ్రాహ్మణ కళాకారుల కుటుంబాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** చేతివృత్తులతో, జీవనం కొనసాగిస్తున్న విశ్వ బ్రాహ్మణ ఉపకులాలు కమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు, కంచరి, కాశి, కుటుంబాల జీవన మనుగడ అస్తవ్యస్తముగా ఉందని, వృత్తిని నమ్ముకున్న యువ కళాకారుడు కత్తిరాజ్ శంకర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పోటీ యాంత్రిక పద్ధతులతో కుల వృత్తులకు ప్రాధాన్యం తగ్గి చేసేందుకు పనులు లేక ఆధునిక ప్రపంచంలో రెడీమేడ్ వస్తువుల తయారీ అధికామవడంతో చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న విషగురువుగా పరిఢవిల్లిన విశ్వకర్మల జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయని, కత్తి మీద సాములా వారి మనుగడ సాగుతోందని ఆయన అన్నారు. ఈ వృత్తులనే నమ్ముకున్న సోదరులు అసువులు బాసారని, కోరుట్ల పట్టణంలో గత రెండు మూడు నెలల వ్యవధిలో ఇద్దరు ఆత్మహత్యలకు దారి తీయడం చాలా బాధాకరమని వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదు కోవాలని, అలాంటి బలవన్మరణాలు పొందిన కుటుంబాలను ఆదుకోవాలని,ఇలాంటి సంఘటనలో ముందు ముందు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని విశ్వబ్రాహ్మణుల జీవితాలు నాశనం కాకుండా వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని, సాటి విశ్వబ్రాహ్మణునిగా కత్తిరాజ్ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

- జూన్ 10లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి
- ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్





**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌలిక వస్తువుల పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు.

### అందుబాటులోకి యూనిఫాం

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల విద్యార్థులకు సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటివరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్ట చేరిందని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్ట చేరుతుందని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలో కుట్టే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

### ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః: ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 07 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు.

### త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఉన్నప్పటికీ రికార్డు సమయంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాల్సి ఉందని, వీటిని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. 5 రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు. రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని, చివరి దశలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశామని, వీటిని త్వరితగతిన కొనుగోలు దారులకు అప్పగించాలని, గోడౌన్ల నుంచి త్వరితగతిన ధాన్యం తరలింపు పూర్తి కావాలని సీఎస్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్, మార్కెటింగ్ శాఖ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, డీఈఓ రమేష్ కుమార్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సులభ్ కాంపెక్స్‌లో రుసుము రద్దు చేయాలి





## పౌర సంక్షేమ సమితి

## ఉచిత బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సిరిసిల్లలో గల సులభ్ కాంప్లెక్స్‌లలో మూత్రశాలలకు రుసుమును రద్దు చేయాలని కమిషనర్ లావణ్యకు పౌర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల పట్టణంలో గల సులభ కాంప్లెక్స్‌లలో మూత్ర విసర్జనకు రూ.2 వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సౌలభ్యం కోసం ఈ రుసుమును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రుసుము వల్ల షుగర్ పేషెంట్లు, మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. తక్షణమే రుసుము రద్దు చేసి, కాంప్లెక్స్ లు ముందు ఉచితం బోర్డు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో పౌర సంక్షేమ సమితి సహాయ కార్యదర్శి కుసుమ గణేష్, కోశాధికారి చిప్ప దేవదాస్ సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు చికోటి అనిల్, వేముల పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.






## సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల తనిఖీ



## స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా

# పనులు పూర్తి చేయాలి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** వేసవి సెలవులు ముగిసి స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, అల్మాస్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, వీర్నపల్లి మండలం కంచర్ల మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గర్జనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ టీఎస్ఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథన్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరితగతిన ధాన్యం తరలించాలి

### కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**తెలంగాణ ప్రభ, (వేములవాడ) :** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రుద్రంగి మండలంలోని మానాల, సమీపంలోని తండాల వద్ద ఉన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం తడిసిన ధాన్యాన్ని, రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే రుద్రంగి మండల కేంద్రంలోని రైస్ మిల్లు, వేములవాడ మండలం మర్రిపల్లి మిల్లులో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



### మెట్రో ప్రయాణికులకు శుభవార్త

## సమయం పొడిగింపు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఇది శుభవార్తే. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వేళ్లలో మార్పులు చేశారు. ఇప్పటి వరకు రాత్రి 11 గంటలకు చివరి రైలు అందుబాటులో ఉండగా, దీనిని మరో 45 నిమిషాలు పొడిగించారు. అంటే ఇకపై రాత్రి 11.45 గంటలకు చివరి రైలు అందుబాటులో ఉంటుంది. అలాగే, ప్రస్తుతం ఉదయం ఆరు గంటలకు తొలి రైలు అందుబాటులో ఉండగా, ఇకపై ప్రతి సోమవారం 5.30 గంటలకే తొలి రైలు అందుబాటులో ఉంటుందని హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు తెలిపారు. పొడిగించిన వేళలు నిన్నటి నుంచే అందుబాటులోకి వచ్చాయి.